పత్రికా ప్రకటన

# 13 న ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటన

* * *

అమరావతి, జనవరి 11: మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం గతంలో ప్రకటించిన ప్రభుత్వ శెలవు దినాలలో స్వల్పమార్పులు చేస్తూ జి.ఓ.ఆర్టి.నెం.58 ను నేడు జారీచేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఈ నెల 13 గురువారాన్ని ప్రభుత్వ శెలవు దినంగా ప్రకటించింది. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గతంలో ప్రభుత్వం ఈ ఏడాది జనవరి 14, 15 మరియు 16 తేదీలను వరుసగా భోగి, మకర సంక్రాంతి మరియు కనుమగా ప్రకటించింది. అయితే ఈ తేదీలకు బదులుగా జనవరి 13, 14 మరియు 15 తేదీలను వరుసగా భోగి, మకర సంక్రాంతి మరియు కనుమగా ఖరారు చేస్తూ ప్రభుత్వ శెలవు దినాలుగా ప్రకటించింది.

(ప్రచార విభాగం సమాచార, పౌర సంబంధాల శాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)